

పంచాయతీలకు లైబ్రరీ సెస్సు సహాయం

7-5-54 తేది జమీన్ రైతులో, పల్లెటూళ్లక్రింద, కోవూరు తాలూకా పంచాయతీల సంఘం కార్యవర్గ తీర్మానాలపై, జిల్లా లైబ్రెరీ అథారిటీ ప్రయివేటు లైబ్రెరీలకు సహాయం చేయడానికి లేదని వ్యాఖ్యానించబడింది. కాని ప్రభుత్వ నిబంధనలలో ఇచ్చుటకు అవకాశముందని నెల్లూరు రామచంద్రారెడ్డిగారు తెలియజేస్తున్నారు. చట్టంలో వున్నది యదార్థమైనా, అది ఆచరణలో సాధ్యపడేది కాదనేది కూడా యదార్థమని అనుభవమున్నవారు చెప్తున్నారు. ఇంతకూ గ్రామ గ్రంథాలయాలకు సహాయపడితే అందరం సంతోషించే వాళ్లమే కదా!

* * *

ఉదయగిరి డాక్టరు ఉదాత్త సేవ

ఉదయగిరిడాక్టరు కంటి, ప్రకృతి వైద్యములలో నిపుణులు. రోగులకు విధివిరామంలేకుండా సేవజేస్తున్నారు. పూర్వం డబ్బు భరించుకొనగల వారికి, ఖరీదైన మనుష్యులకుమాత్రమే వైద్య సహాయం జరుగుతుండేది. ఇప్పుడా ఆచారానికి స్వస్తి చెప్పబడి అవకాశమున్నంతవరకు అందరికీ విచక్షణలేకుండా వైద్య సహాయం జరుగుచున్నది. ప్రక్క తాలూకాలనుండికూడా కంటి రోగులు ఉదయగిరికి వస్తున్నారు. ప్రభుత్వం కావలసిన మందులు సరఫరా చేసి ఉదయగిరి తాలూకా ప్రజలకు ఇతోధిక వైద్యసౌకర్యం కల్పించాల.

—మా. వి.

* * *

తాళ్లూరు జనసంఘసభ

గతనెల 28 తేది జనసంఘ యీజమాన్యాన జరిగిన బహిరంగసభలో ఆంధ్ర జన సంఘ కార్యదర్శి శ్రీ యం. యల్. నరసింహారెడ్డి గారు, గుంటూరు జనసంఘ కార్యదర్శి శ్రీ జి. వి. యల్. నరసింహారావు వివిధ రాజకీయ పార్టీల కార్యక్రమాలను విమర్శించి, జనసంఘ ఆశయాలను ఉద్బోధించారు.

* * *

కనిగిరి ట్రెయినింగ్ స్కూలు

భవన సౌకర్యాలు సరిగాలేవనే కారణంతో కనిగిరి టీచర్ ట్రెయినింగ్ స్కూలును కందుకూరుకుగాని, పొదిలికిగాని మార్చవలెనని వదంతిగా వుంది. కనిగిరి గ్రామం-కనిగిరి, దర్శి, పొదిలి, కందుకూరు అయిదు తాలూకాలకు కేంద్రంగా వుంది. పై మెట్టతాలూకాల బీదవిద్యార్థులకు కనిగిరి మాత్రమే సౌకర్యంగా వుంటుంది. యీ ట్రెయినింగ్ స్కూలును కనిగిరిలోనే వుంచుటకు విద్యాశాఖాధికారులు పునరాలోచించెదరుగాక.

—ఓ. వి.

* * *

పెనుబల్లి

చూడు మీ వూరిమీద పెయ్యరూపాయలు గుంజుతాను అని సరిగ తలగుడ్డాయన బెదరించాడు. ఎవరిమీద పడుతుందో తెలుపదా యీ పిడుగుని అర్జునః ఫల్గుణః.

—టిక్కు టెంగం.

వార్తలు

(2 పేజీకొరవ)

* * *

మాజీ గీతపనివారు అన్ని జిల్లాలలో 10 తేది నుండి సత్యాగ్రహం చేయుటకు నిశ్చయించుకున్నారు. "కల్లు త్రాగించుటకుగాని, త్రాగి తందనాలాడించే ఆశయంతోగాని సత్యాగ్రహం ప్రారంభించడంలేదు. గీతపనివారికి జీవనభృతి కల్పించమని కోరడమే మా సత్యాగ్రహ వుద్దేశ్యం" అన్నారు శ్రీ లచ్చన్నగారు.

* * *

జపాన్ పార్లమెంటు సభ్యులు ఎంత అనాగరికులో యిటీవల పార్లమెంటుభవనంలో యిరువర్గాల సభ్యుల మధ్యజరిగిన కొట్లాట రుజువు చేస్తుంది. అధ్యక్షుని, వుపాధ్యక్షుని రూములో పెట్టి బంధించారుకూడా. శాంతిని నెలకొల్పటకువచ్చిన పోలీసుతో కూడా పోరాడారు. ఇలాంటి అడవిమనుషులతో కూడిన పార్లమెంటు వుండేకంటే, నిరంకుశ ప్రభుత్వమే మెరుగనిపిస్తుంది.

* * *

భూమి గరిష్టపరిమితి 30 నుండి 50 ఎకరాల లోపుగా వుండాలని కాంగ్రెస్ సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించిందట. సూచనలు చాలాకాలంగా జరుగుతున్నవిగాని, ఆలస్యమౌతున్న ఆచరణను వెంటనే అమలు జరపడం అవసరం.

పంచాంగం

గురుమౌఢ్యము

1954 జూన్ 15 తేదీ మొదలు జులై నెల 15 తేదీ వరకు గురుమౌఢ్యము. వివాహాది శుభ కార్యములు చేయరాదు.

ఏరువాక పూర్ణిమ

జూన్ 16 తేది జ్యేష్ట శుద్ధ పూర్ణిమ. బుధవారం ఏరువాక జరుపవలెను.

జూన్ తిధులు

12 శని	ఏకాదశి	ఉ 10.6	గంటలవరకు
	స్వాతి	24	,,
13 ఆది	ద్వాదశి	ప 11.56	,,
	స్వాతి	ఉ 7.19	,,
14 సోమ	త్రయోదశి	ప 1.37	,,
	విశాఖ	ఉ 9.40	,,
15 మంగళ	చతుర్దశి	ప 3.7	,,
	అనూరాధ	ప 11.50	,,
16 బుధ	○ పూర్ణిమ	సా 4.19	,,
	జ్యేష్ఠ	ప 1.42	,,
17 గురు	కృష్ణ పాడ్యమి	సా 5.8	,,
	మూల	ప 3.13	,,
18 శుక్ర	విదియ	సా 5.31	,,
	పూర్వాషాఢ	సా 4.19	,,

మరా:- జూన్ నెల 10, 11, 12 తేదీలు వివాహాది శుభముహూర్తములు కలవు.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

చిత్రసమీక్ష

తమిళ ప్రేక్షకుల అభిరుచులతో నిర్మాణమైన 'మనోహర'

మనోహర పిక్చర్సువారి 'మనోహర' చిత్రం విడుదలై, 3 తేదినుండి క్రిక్కిరిసిన థియేటర్సులో, ప్రదర్శింపబడుతున్నది.

చోళ, పాండ్య సామ్రాజ్యాలపేర్లను వాడుతున్నారు కాబట్టి కథ చారిత్రకమైనదిగా అనుకోవలసివస్తుందేమో! కాని చిత్రించూచిన తర్వాత, అది ఏ తరగతికి చెందిన కథయైనది అంత సులభంగా తేల్చలేము. బహుశా కాదోక జానపద మనవచ్చునేమో!

రాణి సుగుణ సాధ్వి. రాజు వేశ్యాలోలుడయ్యాడు. న్యాయాన్యాయాలు, సభ్యతా సభ్యతలు, అన్నీ విడిచిబుచ్చాడు. రాణిని, పరాక్రమవంతుడైన కుమారుని - వేశ్య చేతికీలుబొమ్మగా-ఎన్నో హింసలకు, పరాభవాలకు లోనుగావిస్తాడు. కడకు తానుగూడా వేశ్య కుట్రతో బందీఅవుతాడు. రాజ్యం పరహస్తం కాబోయే సమయంలో, రాణి పాతివ్రత్యమహిమవల్ల, పరాశక్తి యువరాజుకు అజేయమైన శక్తినిస్తుంది. శత్రువులు సంహరించబడతారు. తిరుగా చోళవంశం జేగీయమానంగా ప్రకాశిస్తుంది. ఇదీకథ

నాటకాలు, పాటలు, సంగీతం, సాహిత్యం, పాతివ్రత్యం, కత్తిసాములు, చురుకైన సంభాషణలు, అన్నిరసములు, వివిధ ఆకర్షణలతో యీచిత్రం ప్రేక్షకుని మూడుగంటలకుపైగా హాల్లో కూలవేస్తుంది.

జనాకర్షణే ప్రధానంగా పెట్టుకున్నారు కాబట్టి ఇతివృత్తంలోని సహజ, అసహజ మీమాంసకు ఆస్కారంలేదు.

వేశ్యగా వేసిన టి. ఆర్. రాజకుమారి, ప్రేక్షకులను కొంతవరకు ఆకర్షించవచ్చుగాని, ఆపాత్రకు తగివుండలేదనిపించింది. చిత్రానికి రసపుష్టిని కూర్చవలసిన ఆపాత్ర, మరికొంత బాగుంటే, మరింతో విజయవంతముగావుండేది.

రాణిగా కన్నాంబ తన సహజనటనా ప్రతిభను మరోసారి ప్రదర్శించింది. సాధ్విగా, వీరమాతగా, వీరనారిగా భావగాంభీర్యత చెడకుండా, చిత్రానికి పటుత్వాన్ని చేకూర్చింది. వేశ్యాలోలుడైన రాజుపట్ల ఆగ్రహాన్ని, యువరాజుపట్ల సానుభూతిని కల్గించే యీ యితివృత్తంలో ప్రతీకారాన్ని నివారించే రాణిపాత్ర, ప్రేక్షకుల మన్ననలను అంతగా పొందలేదు.

ప్రేక్షకులలో వుద్రేకాన్ని, ఆవేశాన్ని కల్గిస్తాడు యువరాజు శివాజి గణేశన్. అయితే సంభాషణల పటుత్వం, అతని వుచ్ఛారణలో నీరసించిపోయాయి. వుద్రేకంతో దేహం కంపిస్తుందేగాని, సంభాషణలు వుత్తేజంగా సాగవు.

రాజుగా సదాశివరావు, విజయగా గిరిజ సహజంగా రాణించారు. కాని సదాశివరావులో మునుపటి చురుకుదనం కనుపించదు.

చిత్రంలో 15 పాటలున్నాయి. అంటే చిత్రం ఆద్యంతం ప్రేక్షకుడు యీ సంగీతంలో మునిగివుంటాడన్నమాట. ఇందులో కొన్ని హృద్యమంగావున్నాయి. మొత్తంమీద సంగీతం బాగుంది.

చిత్రంనిడివి ఎక్కువైంది. దాదాపు 17 వేల అడుగులు. ఇందులో నాటకము, వసంతోత్సవాలు యెక్కువ నిడివిని దిగమ్రింగినవి. వీటిని కుదించి, చిత్రంనిడివి తగ్గించివుంటే, ప్రేక్షకులకి విసుగుజనించకుండావుండేది.

బలిజేపల్లివారి రచన – రసాత్మకంగా వుంటుందికదా!

(శ్రీ) కొరవ 8 వ పేజీలో

గెలుపెవరిదైందీ చెప్పలేని స్థితి !

—తెనాలి జూన్ 10.

ఈవారం దుగ్గిరాల నియోజకవర్గంలో వాతావరణ వేడీ జాస్తీఅయింది. కొంతమంది స్వతంత్ర రాజీనామా నిమిత్తం కాంగ్రెసు ఓటుకు అయిదు రూపాయలిస్తుందంటే, కమ్యూనిస్టులుకూడా యిచ్చేదానికి సిద్ధంగావున్నారనే ప్రచారం చేస్తున్నారు. ఒకవేళ ధనంతో ఓట్లు సంపాదించాలనే పరిస్థితివున్నా, యింతమందుగా ధనం ఖర్చుపెట్టగలిగేంత తెలివితక్కువ వారెవరైనా వుంటారా? కాని కాంగ్రెసువారి పెట్రోలు, మోటరు కార్లు ఎక్కువ ఖర్చవుతున్నట్లుగా కనబడుతుంది. కాంగ్రెసు కార్యకర్తలు తక్కువగా తెనాలిలో ప్రదక్షిణంచేయని రోజు కనబడడంలేదు. కమ్యూనిస్టులకుకూడా 1, 2 కార్లు బస్తీలో తిరుగుతూవున్నవి. లోక్ పార్టీవారిది మచ్చుకైనా కనబడడంలేదు. ఎంత హడావుడి చేస్తున్నా ప్రజలు 18, 19 తేదీలలో గాని ఒకనిర్ణయానికి వచ్చేటట్లులేదు. ఎవరిది గెలుపో తేల్చుకోగలిగిన స్థితిలో ఎవ్వరూలేరు. ఒకరోజు ఒకరిది గెలుపంటే, రెండోరోజు మరొకరిది; యీరోజు యీగ్రామం వీరికనుకూలమంటే, రేపు మరొకరిది - యీ స్థితి! ప్రజలు మూడుపార్టీలవారికి ఆశ చూపుతూనే వున్నారు. ఓటర్ల మనస్సులో ఏమున్నదో చెప్పడం అంత తేలికైనవిషయంగాదు. మూడా

దుగ్గిరాల ఎన్నిక
మా ప్రత్యేక రాజకీయ విలేకరి
(తెనాలి)

పెత్తందార్లు యిప్పటికీ బయటపడకుండా వ్యవహారాలు సాగిస్తున్నారు. అందువల్ల యిప్పుడప్పుడే జయాపజయాల విషయం చెప్పడం సాహసం అవుతుంది.

కాంగ్రెస్

పోయినవారంవరకు గోపాలరెడ్డిగారు తిరిగి పోయారు. యీవారం మంత్రి పట్టాభిరామారావుగారు వచ్చారు. గోపాలరెడ్డిగారు, చంద్రమౌళిగార్లకు బుర్రిపాలెంలో ఘనమైన సన్మానం చేసినట్లు, మహోత్సవాలు జరిగినట్లుగ దినపత్రికలు ప్రకటించాయి. అక్కడిచ్చిన సన్మానపత్రం గూడ ప్రకటించి వున్నట్లయితే ఆ గ్రామంలో కాంగ్రెసుకు ఎన్నిఓట్లు వచ్చేది బయట పడడానికి తెలిసిపోయేది. పెద్ద పత్రికా విలేఖరులను కార్లలో బాగా తిప్పుతున్నారు కాంగ్రెసునాయకులు. 10, 12 ఖరీదైన కార్లు, రెండు వానులు కాంగ్రెసుకు పనిచేస్తున్నాయి. అయితే వీటిపని హెచ్చుకాలం, తెనాలిలో చంద్రమౌళిగారు, పి. సి. సి. ఆఫీసుల మధ్యనే! పోతే అన్నీ కలసి ఒకే గ్రామానికి పోతున్నాయి. వెంకట్రాజు, ఆలపాటి సూర్యనారాయణ, ఆలపాటి వెంకటామయ్య, వెనిగళ్ల సత్యనారాయణ, వీరు మాత్రం కారు దిగడంలేదు. నియోజకవర్గంలో సామాన్యుల మధ్య గెలుస్తామనే విశ్వాసం కల్పించలేకపోయారుగాని, నియోజకవర్గం బయట రాజకీయ వ్యక్తులమధ్య వీరికే గెలుపు అనే ప్రచారం మాత్రం చేయగల్గుతున్నారు. వీరికి చాల హెచ్చుగ వస్తాయనుకున్న పెద్దగ్రామం కొలకలూరులో గూడ, గ్రామ పార్టీలలో ఏపార్టీ ఎటు యిచ్చేది తేలలేదు. ఆఖరికి వీరు డబ్బులయినా ఖర్చుపెట్టి గెలవగలమని, వీరికి విశ్వాసంవుంది. పోయినసారి ఎన్నికలలో కోటు రామిరెడ్డిగారినికూడ ధనమే గెల్పించిందని, అలానే యీసారి జరుగుతుందని వీరి విశ్వాసం. మంత్రిగారు 8 తేదీన ప్రారంభించారు ప్రచారం. వీరి ప్రచారం ఏ గ్రామాలలో, ఏ కులంలో ఉపయోగపడుతుందో వూహించడం కష్టం.

కమ్యూనిస్టు

యీవారం చంద్ర పుల్లారెడ్డిగారిని రెడ్ల గ్రామాలలోను, సనకా బుచ్చికోటయ్య గారిని నాయుళ్ల గ్రామాల్లోను తిప్పారు. వీరు గూడ కులాల ధోరణిలో ఎవరినెక్కడ వుపయోగించుకోవాలో అక్కడ ఆయా కులస్తుల ద్వారా ప్రచారం సాగిస్తున్నారు. సనకావారి వలన నాయుళ్లలో ఏమంత మంచి ఫలితాలు

కొరవ 4 వ పేజీలో.

యేటుకూరు సుబ్బరత్నమ్మ ప్రకటన
ముఖ్య సవరణ

4-6-54 తేది 'జమీన్‌రైతు' 9 పేజీలో నేను గావించిన ప్రకటనలో 'భర్త సోదరుడు యేటుకూరు రామానాయుడు' అనుటకు బదులు 'భర్త యేటుకూరు రామానాయుడు' అని పొరపాటున పడినది. ఈ ముఖ్య సవరణను అందరూ గమనించవలెను.

—యేటుకూరు సుబ్బరత్నమ్మ.
దగదర్తి

స్థిరచరాస్తుల ఏలం ప్రకటన

పట్నం మీరాస్వామి అండ్ బ్రదర్స్ అండ్ సన్సు కుటుంబ ఋణపరిష్కార పంచాయతీ కమిటీవారి స్వాధీనములోనుండు గూడూరు తాలూకా వుడతావారిపాలెం గ్రామంలోని యీ క్రింది షెడ్యూలు భూములున్ను - వస్త్రాల వగైరా వ్యాపారముల తాలూకు రావలసినబాకీలున్ను **20-6-54** తేది ఆదివారం మధ్యాహ్నం 2 గం॥ల నుండి నెల్లూరు నారాయణరావుపేటలో పట్నం మీరాస్వామిగారి ఇంటివద్ద సదరు కమిటీవారివల్ల యేలము జరుపబడును.

పాట పాడువారు రూ. 100/- లు డిపాజిట్టు కట్టి పాడవలయును. పాట తీర్మానము కాగానే పాటదారు పాటమొత్తములో రూ. 100-కి రూ. 10/- లు వంతున చెల్లించి కొరవ మొత్తమును 30 రోజులలోగా చెల్లించి తన స్వంతఖర్చులతో క్రయం రిజిష్టరు చేయించుకొనవలయును.

॥ షెడ్యూలు ॥

గూడూరు తాలూకా వుడతావారిపాలెం గ్రామములో:-

ఫలవృక్షములతోట	యె 20—65 సెంట్లు.
మెట్టభూమి	యె 190—85 సెంట్లు.
మాగాణి - మిరపతోట	యె 5—50 సెంట్లు.

(1) ఫలవృక్షముల తోట యె. 20-65 సెంట్లలో మామిడి - సపోటా మొదలగు మంచిరకములు గలవు. 30 అడుగుల లోతురాతిబావి సిమెంటు మెట్లతో వున్నది. మిషనుకు తగగనీరు. సంవత్సరము 1.కి రూ. 4000, 5000 లకు పైబడి వరుమానమురాగలది.

(2) మెట్టభూమి పశువుల మేతకు మంచి పడకవానిగలది. గడ్డి బాగా పట్టగల ప్రదేశము.

(3) మాగాణి - మిరపతోట సంవత్సరమునకు 20, 30 పుట్లు మిరపకాయలు రాగల మంచిభూమి.

గనుక యీతరుణము పోగొట్టుకొనవద్దు - రావలసిన బాకీలు జాబితా వివరములను పట్నం మీరాస్వామిగారి యింటివద్ద చూచి తెలుసుకొనవచ్చును.

యిట్లు,
—దొడ్ల లక్ష్మీనరసారెడ్డి,
ప్రెసిడెంటు.

ప్రజాభిప్రాయం: కాంగ్రెస్

(3 పేజీ కొరవ)

ప్రణాళికను ప్రకటించి, అన్ని ప్రభుత్వాలచేత దానిని అమలు జరిపించేస్థితిలో వుండివుంటే కాంగ్రెసువాదులు, అధికారంలోవున్నవారి మధ్య యీ సంఘర్షణ వచ్చివుండేదిగాదు, కాంగ్రెసువాదులలో నైరాశ్యత వ్యాపించేదిగాదు, కాంగ్రెస్ పట్ల యింత వ్యతిరేకభావం కలిగేదిగాదు. అలాగాక ప్రభుత్వ నిర్ణయాలు కాంగ్రెస్‌పై రుద్దడంతో, సంస్థ ప్రాధాన్యత పోతున్నది. నిర్దుష్టమైన కార్యవిధానంమీద అయితే యీనాడువున్న వ్యక్తిద్వేషాలు, మాటా తత్వాలకు ఆస్కారంవుండదు. కార్య ప్రణాళికమీద నిర్మించబడ్డ సంస్థలో విభేదాలు వచ్చినా, సంస్థ పటుత్వంతగ్గదు.

ఈ పరిస్థితికి కాంగ్రెసు అధ్యక్షుడు పూనుకుంటాడా? అదే ఆయనకు గిట్టనిపని. ఆయన అధికారంలోవున్నాడు. ప్రముఖులైన ఆయన అనుచరులు అధికారంలోవున్నారు. అందువల్ల వారి ప్రాధాన్యత పోగొట్టుకోడానికి వారు అంగీకరిస్తారా? దానికి భంగంకలుగుతున్నదని భావించబట్టే కృపలానీ, టాండన్‌లు అధ్యక్ష స్థానాన్ని వదులుకోవలసివచ్చింది. పెక్కు రాష్ట్రాలలో ప్రముఖులైన కాంగ్రెసువాదులు సంస్థనుండి వేరుకావలసివచ్చింది. కాంగ్రెసులో చాలాకాలంగావున్న యీ అఘాతాన్ని పూడ్చి సంస్థను పటుత్వంగా నిర్మించనిదే కాంగ్రెసువాదులు వుత్సాహంతో పనిచేయలేరు, సంస్థపట్ల ప్రజలకు విశ్వాసం కలుగదు. కాంగ్రెసుకువున్న యీ లోపాన్ని సరిదిద్ది, ఇంగ్లండులోని లేబర్‌పార్టీవలె సంస్థను పటుతరంగా పునర్నిర్మించనిదే అది దేశానికిముమ్ముందు అంత వుపకరించలేకపోవచ్చునని నా అభిప్రాయం. నిర్మాణయుతంగా, పటుతరంగావున్న మరొక ప్రజాస్వామిక పార్టీలేని నేడు, కాంగ్రెస్ పతనం గావడం ప్రమాదకరము. అందువల్ల ఇప్పుడు ప్రజాభిప్రాయాన్ని మన్నించండని సూచించడంకంటే, కాంగ్రెసు ప్రజలకు సన్నిహితమయ్యే మార్గాలను అన్వేషించడం అవసరం.

చిత్రసమీక్ష !!

(6 పేజీకొరవ)

అన్నితరగతుల ప్రజలను ఆకర్షిస్తుంది యీ చిత్రం. ముఖ్యంగా స్త్రీలను, సామాన్యప్రజలను ఆకర్షిస్తుంది. అసహజమైన కథతో, అతుకని సంఘటనలతో కూడిన యీచిత్రం, ఆ మాత్రమైనా తీర్చిదిద్దబడి, చూడతగ్గదైందిగా రూపొందిందంటే ఆకీర్తి దర్శకుడు ప్రసాద్ గారికి పోవలసిందే. కాని అభ్యుదయభావాలు కలిగి, నూతనపోకడలు పోగల ప్రసాద్ ఇలాంటి చిత్రాలలోపడి తనశక్తి ధారపోయడం, ఆయనకు నష్టదాయకమనేది అటుంచి, తెలుగు చిత్రపరిశ్రమకే తీరని నష్టంగదా! ప్రేక్షకుల అభిరుచులు మారనంతవరకు, చిత్ర పరిశ్రమలోని అభ్యుదయగాముల స్థితి యింతే!

తమిళ ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా నిర్మించబడ్డ తెలుగుచిత్రమే అయినా 1954 మొదటి ఆరుమాసాలలో అర్థికంగా విజయవంతంకాగల ప్రథమచిత్రం 'మనోహర' గానే వుంటుంది.

—మా. వి.

చిత్రజగత్ !!

(7 పేజీకొరవ)

అట్టి కౌన్సిల్ వల్ల ఎక్కువ ప్రయోజనముండదు. ఫిల్ము పరిశ్రమలోని విభిన్న శాఖలైన నిర్మాణం, పంపిణీ, ప్రదర్శన కార్యకలాపాలను సాగించడానికి ఉత్తరోత్తరా ఒక కౌన్సిల్ అవసరమైతే ప్రస్తుతం ఆ మూడు శాఖలు చురుకుగా పనిచేసేటట్లు చూడాలి. ఆ శాఖలు సక్రమంగా పనిచేస్తే ముందు ముందు అట్టి కౌన్సిల్ ను స్థాపించడానికి అవి ఎక్కువగా తోడ్పడతాయి. ఫిల్ము విచారణ సంఘం సూచించినట్లుగా వినోదపు పన్నులోని కొంతమొత్తాన్ని ఆ కౌన్సిల్ క్రింద వ్యయపరచడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించే అవకాశం ప్రస్తుతం కనిపించలేదు. అందువల్ల ప్రొడక్షన్ బ్యూరో, ఫిల్ము ఇన్‌స్టిట్యూట్ మొదలైనవాటిని నెలకొల్పే విషయమై మన దృష్టిని కేంద్రీకరించాలి. ఫిల్ము విచారణ సంఘంచేత సూచించబడిన అట్టి కౌన్సిల్‌ను నెలకొల్పడం ప్రస్తుతానికి నిలిపివేయ వచ్చునని భావించబడుతున్నది. ఫిల్ము పరిశ్రమకు చెందినవారే అట్టి కౌన్సిల్ స్థాపనకు పూనుకొనే పక్షంలో ప్రభుత్వం తప్పకుండా తగిన ప్రోత్సాహాన్నిస్తుంది.

—సకేతం.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St. Nellore.